# స్టార్ట్-అప్ సోషల్ ప్రారంభించిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఇన్క్యుబేటర్

*అంకుర పర్యావరణ వ్యవస్థను శక్తివంతం చేయడానికి కార్యక్రమాల శృంఖలలు*

బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రిసర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బిరాక్) **బయోనెస్ట్** పథకంద్వారా నిధులు సమకూర్చిన **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఇన్క్యుబేటర్** 2022 జూన్ 30వ తేదీన స్టార్ట్-అప్ సోషల్ శృంఖలలో మొదటిదానిని ప్రారంభించింది.

"ఆరోగ్య సంరక్షణా అంకుర సంస్థలకు ఒక ప్రతిస్పందక మరియు సహకార పర్యావరణ వ్యవస్థను శక్తివంతం చేయడం మరియు అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఉన్న ఒక కార్యక్రమాల శృంఖలే ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నిర్వహించే స్టార్ట్-అప్ సోషల్. ఆవిష్కర్తలు, వైద్యులు, మరియు ఇతర ఉత్ప్రేరకాలను సమీకరించడంద్వారా అంకుర సంస్థలకు విలువను సృష్టించే ఒక వేదికను అందించడంపై ఇది దృష్టి సారిస్తున్నది. ఇది ప్రతి నెలా నిర్వహించబడుతుంది" అంటున్నారు డా రమేష్ కెకున్నయ్య, ప్రిన్సిపల్ లీడ్, ఎల్విపిఇఐ ఇన్క్యుబేటర్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ. ఎల్విపిఇఐ ఇన్క్యుబేటర్ మొదటి స్టార్ట్-అప్ సోషల్ కు వైద్యులు, ఆవిష్కర్తలు, అంకుర సంస్థలు, ఇతర ఇన్క్యుబేటర్ నాయకత్వ సభ్యులు మొదలైనవారు హాజరయ్యారు. ఇందులో ప్రతినిధులకు బృంద చర్చలు, కేసు ప్రెజెంటేషన్లు మరియు ఇన్క్యుబేటర్ సౌకర్యం పర్యటన ఉన్నాయి. సంస్థ బోర్డు సభ్యులు మరియు రిసర్చ్ అండ్ ఇన్నొవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్)లో డైరెక్టర్ జనరల్ డా అజిత్ రంగ్నేకర్, ఎఐసి-సిసిఎంబి సీఈవో డా ఎన్ మధుసూధనరావు మరియు ఐకెపి నాలెడ్జ్ పార్క్ ఉపాధ్యక్షులు డా డి విశ్వనాధం పానెల్ చర్చలో భాగంగా ఉన్నారు. శిశువులు మరియు ప్రత్యేక అవసరాలున్న రోగుల దృష్టి క్షేత్రాలను కొలవడానికి ఒక వినూత్న పరికరం పీడియాట్రిక్ పెరీమీటర్ పై కేసు ప్రెజెంటేషన్ జరిగింది. వైద్యులు మరియు బయోమెడికల్ ఇంజనీర్ల భాగస్వామ్యంతో ఎల్విపిఇఐ ప్రత్యేక బహుళ-విభాగ పర్యావరణ వ్యవస్థలో భావననుంచి ఉత్పాదనవరకూ ఒక ఆవిష్కరణ ప్రయాణం ఈ కేసు ప్రెజెంటేషన్లో చూపబడింది.

సంస్థ బోర్డు సభ్యులు మరియు రిసర్చ్ అండ్ ఇన్నొవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్)లో డైరెక్టర్ జనరల్ డా అజిత్ రంగ్నేకర్ సౌకర్యం వెట్ సైట్ ప్రారంభించి, సదుపాయంగురించిన తన దృష్టిని పంచుకున్నారు. పర్యావరణ వ్యవస్థలోని ఉత్ప్రేరకాల మధ్య సహకారం యొక్క అవసరాన్ని ఆయన సూచించారు. సంస్థ పూర్వ ఉపాధ్యక్షులు శ్రీ రామం ఆత్మకూరి రెండు పానెల్ చర్చలకు సంచాలకులుగా వ్యవహరించారు. ఎఐసి-సిసిఎంబి సీఈవో డా ఎన్ మధుసూధన రావు మరియు ఐకెపి నాలెడ్జ్ పార్క్ ఉపాధ్యక్షులు డా డి విశ్వనాధం పాల్గొన్న తరువాతి పానెల్ ఇన్క్యుబేటర్లకొరకు

దేశంలో అంకుర సంస్థలు మరియు ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి అవసరమైన సహకారం మరియు ప్రయత్నాలపై దృష్టి కేంద్రీకరించింది.

వ్యాపార ప్రణాళిక మరియు వ్యూహంకొరకు సత్గురు మేనేజ్మెంట్ కన్సల్టెంట్స్, సంస్థాగత సమ్మతులకై కె విజయరాఘవన్ & అసోసియేట్స్ మరియు ఐపీ ఫైలింగులకు కె&ఎస్ పార్ట్నర్స్ ఎల్విపిఇఐ ఇన్క్యుబేటర్ కీలక భాగస్వాములు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 236 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.